TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదాబ్ హైదరాబాద్

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 169 | మంగళవారం 03 నవంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత ఏఐ,

క్లౌడ్ శిక్షణ: మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ అందించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఆూజూ) సహకారంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి, కళాశాలలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేదని.. రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లో శిక్షణ అందిస్తామని వెల్లడించారు.విద్యార్థులకు ఏఐ, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.



హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు

రూ.150 కోట్ల నిధుల మంజూరు

: నగర వాసులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 కోసం రూ.150 కోట్ల నిధులు విడుదల చేసింది. రుణం రూపంలో నిధుల విడుదలకు పాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. 2026-27 బడ్జెట్‌లో మెట్రోకు ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇందులో తొలి విడతగా రూ.125 కోట్ల నిధుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెం.990 జారీ చేసింది. అలాగే ప్రతి నెలా నిధుల వినియోగంపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది.



ఢిల్లీలో కఠినంగా కాలుష్య నియంత్రణ చర్యలు..

ఒక్కరోజే రూ.60 లక్షల జరిమానాలు

ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనాల యజమానులకు భారీగా జరిమానాలు విధించారు. వింటర్ యాక్షన్ ప్లాన్ అమల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం రూ.68.4 లక్షల జరిమానా వేశారు. ఆరోజు దాదాపు 15 వేల వాహనాలను తనిఖీ చేశారు. 1539 వాహనాలను బార్డర్ పాయింట్ల తిప్పి పంపారు. పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (పీయూసీసీ) ఉల్లంఘనల కింద 566 చలానాలు జారీ చేశారు. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వం ఒక నివేదికను విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం.. పీయూసీసీ ఉల్లంఘనలకు రూ.56.6 లక్షలు, సరిహద్దుల వద్ద ఆంక్షల ఉల్లంఘనలకు రూ.2 లక్షలు, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినందుకు రూ.9.8 లక్షల మేర జరిమానా వేశారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్.. అమిత్ షా విమర్శలు



ఇంటర్నెట్ డెస్క్:

ఎన్నికల్లో వరుస ఓటములతో కాంగ్రెస్ కుదేలైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసైనా సరే అధికారంలోకి రావాలని ఆ పార్టీ కంకణం కట్టుకుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కుటిల ప్రయత్నాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికే బీజేపీ మహా పాదయాత్ర చేస్తోందని చెప్పారు. ఈ మేరకు అమిత్ షా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



మంత్రి పదవి ఇవ్వలేదు..

నిధులూ రావడం లేదు..



తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారితీశాయి.గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు.

గ్రోక్ ఏఐతో ఆదాయం కంటే

ఖర్చే ఎక్కువ: ఎలాన్ మస్క్



ఉత్పాదకత పెంచుకోవడానికి కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వైపు చూస్తున్నాయి. అయితే, ఈ టెక్నాలజీ నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతుండటంతో సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. తాజాగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం ఇదే విషయంపై స్పందించారు. తన 'ఎక్స్' సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లోని 'గ్రోక్' ఏఐ చాట్‌బాట్‌కు వస్తున్న ఆదాయం కంటే నిర్వహణ ఖర్చే ఎక్కువగా ఉందని ఆయన అంగీకరించారు.

ఇండియా కూటమి ర్యాలీ వల్ల

రూ. 11 వేల కోట్ల నష్టం..





ఢిల్లీలో గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు

సుప్రీంకోర్టు అనుమతి

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత ఏఐ, క్లౌడ్ శిక్షణ: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ అందించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) సహకారంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ శిక్షణను చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి, కళాశాలలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేదని.. రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లో శిక్షణ అందిస్తామని వెల్లడించారు.విద్యార్థులకు ఏఐ, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకూ ప్రత్యేక కోర్సులను అందుబాటులో ఉంటాయన్నారు. తద్వారా ఏడాది పాటు 900కు పైగా డిజిటల్ కోర్సులను విద్యార్థులు ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్లోబల్ సర్టిఫికేషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు డిస్కౌంట్ వోచర్లు అందిస్తామన్నారు. విద్యార్థులకు హ్యాకథాన్లు, ఇండస్ట్రీ కనెక్ట్ సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అర్హులకు ప్రత్యేక జాబ్ మేళాలు నిర్వహిస్తామన్నారు. కళాశాల అధ్యాపకులకూ ప్రపంచస్థాయి ఏఐ, క్లౌడ్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. లక్ష మంది యువతకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాలను అందించడమే లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

ఢిల్లీలో కఠినంగా కాలుష్య నియంత్రణ చర్యలు.. ఒక్కరోజే రూ.60 లక్షల జరిమానాలు

ఇంటర్నెట్ డెస్క్:

ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనాల యజమానులకు భారీగా జరిమానాలు విధించారు. వింటర్ యాక్షన్ ప్లాన్ అమల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం రూ.68.4 లక్షల జరిమానా వేశారు. ఆరోజు దాదాపు 15 వేల వాహనాలను తనిఖీ చేశారు. 1539 వాహనాలను బార్డర్ పాయింట్ల తిప్పి పంపారు. పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (పీయూసీసీ) ఉల్లంఘనల కింద 566 చలానాలు జారీ చేశారు. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వం ఒక నివేదికను విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం.. పీయూసీసీ ఉల్లంఘనలకు రూ.56.6 లక్షలు, సరిహద్దుల వద్ద ఆంక్షల ఉల్లంఘనలకు రూ.2 లక్షలు, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినందుకు రూ.9.8 లక్షల మేర జరిమానా వేశారు. ఆదివారం 14,930 వాహనాలను ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. వాటిలో 1400 వెహికల్స్‌ను వెనక్కి పంపారు. 62 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వెనక్కి పంపిన వాహనాల్లో 140 తేలికపాటివి కాగా, 54 లైట్ కమర్షియల్ వెహికల్స్, 95 హెవీ గూడ్స్ వెహికల్స్, 34 బస్సులు ఉన్నాయి. అలాగే 1423 టూ వీలర్లు, త్రీ వీలర్లను చెక్ చేసి 789 వాహనాలను వెనక్కి పంపారు. వాటిలో 38 వెహికల్స్ సీజ్ చేశారు.కాగా.. కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్, ఎలక్ట్రిక్ వాహనాలు, అత్యవసర సర్వీసుల కోసం ఉపయోగించే వాహనాలకు ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాంటివి మొత్తం 740 వెహికల్స్‌ను తనిఖీ చేసి అనుమతించారు. అలాగే పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ లేకుండా వెహికల్స్ నడుపుతున్న యజమానులకు అధికారులు 566 చలానాలు జారీ చేశారు. రూ.56.6 లక్షల జరిమానా కూడా విధించారు. వాటిలో ఢిల్లీ పోలీసులు వేసిన చలాన్లు 493, జరిమానాలు రూ.49.3 లక్షలు ఉండగా, రవాణా శాఖ అధికారులు వేసిన చలాన్లు 73, జరిమానాలు రూ. 7.3 లక్షలు ఉన్నాయి. ఇక నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టిన యజమానులకు పర్యావరణ పరిహారం కింద రూ.9.8 లక్షల ఫైన్ వేశారు. వింటర్ యాక్షన్ ప్లాన్ ఆంక్షలు ఈనెల 1 నుంచి వచ్చే ఫిబ్రవరి 28 వరకు అమల్లో ఉంటాయి. ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు వింటర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు.

మంత్రి పదవి ఇవ్వలేదు.. నిధులూ రావడం లేదు..

రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం

మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన

సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినా నిధులు రావడం లేదని విమర్శ

నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్య

బిల్లులు చెల్లించక రోడ్డు పనులు నిలిచిపోతున్నాయని ఆరోపణ

అభివృద్ధి జరగకపోతే ఎమ్మెల్యే పదవిని వదులుకుంటానని ప్రకటన

తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారితీశాయి.గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే ఎక్కడికో వెళ్లిపోతాననే ఉద్దేశంతోనే ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు.నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందన్నారు. రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని, దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుత పనులకే నిధులు ఇవ్వకపోతే కొత్త పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. జీతాలు, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు.

మునుగోడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే పదవులను పట్టుకుని వేలాడబోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని వదులుకోవడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. గతంలో తాను కష్టపడి గెలిపించిన పలువురు నేతలు తనను మోసం చేశారని ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలతో సీఎం రేవంత్‌రెడ్డితో ఆయనకు విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. గతంలోనూ ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న సభకు రాజగోపాల్‌రెడ్డి హాజరుకావడంతో పరిస్థితులు సద్దుమణిగాయని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే రేడియల్ రోడ్ల టెండర్ల వ్యవహారం మళ్లీ వివాదానికి కారణమైంది. తన కుటుంబానికి చెందిన కంపెనీని ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపిస్తూ ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకా? లేక సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి నేరుగా తలపడేందుకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. ఇటీవల నిధుల విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ నాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్.. అమిత్ షా విమర్శలు





ఇంటర్నెట్ డెస్క్:

ఎన్నికల్లో వరుస ఓటములతో కాంగ్రెస్ కుదేలైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసైనా సరే అధికారంలోకి రావాలని ఆ పార్టీ కంకణం కట్టుకుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కుటిల ప్రయత్నాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికే బీజేపీ మహా పాదయాత్ర చేస్తోందని చెప్పారు. ఈ మేరకు అమిత్ షా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా ఈరోజు (సోమవారం) రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో బీజేపీ 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం – అరాచకవాదాన్ని అంతం చేద్దాం' పేరిట మహా పాదయాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో పాల్గొనేందుకు కేంద్ర హోంమంత్రి నగరానికి వచ్చారు.

గ్రోక్ ఏఐతో ఆదాయం కంటే ఖర్చే ఎక్కువ: ఎలాన్ మస్క్

గ్రోక్ ఏఐ ఆదాయం, ఖర్చులపై ఎలాన్ మస్క్ వ్యాఖ్యలు

సర్వర్ ఖర్చుల నియంత్రణకే వినియోగంపై పరిమితులని వెల్లడి

ఏఐ కారణంగా భారీగా పెరుగుతున్న టెక్ కంపెనీల అప్పులు

ఉత్పాదకత పెంచుకోవడానికి కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వైపు చూస్తున్నాయి. అయితే, ఈ టెక్నాలజీ నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతుండటంతో సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. తాజాగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం ఇదే విషయంపై స్పందించారు. తన 'ఎక్స్' సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లోని 'గ్రోక్' ఏఐ చాట్‌బాట్‌కు వస్తున్న ఆదాయం కంటే నిర్వహణ ఖర్చే ఎక్కువగా ఉందని ఆయన అంగీకరించారు.ఎక్స్‌లోని ప్రీమియం యూజర్లు కొందరు, తమ వారపు గ్రోక్ వినియోగ పరిమితి వేగంగా అయిపోతోందని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీనిపై స్పందించిన ఒక యూజర్, ఈ లిమిట్‌ను రీసెట్ చేయాలని మస్క్‌ను కోరారు. ఈ నేపథ్యంలోనే మస్క్ పైవిధంగా స్పందించారు. సర్వర్ ఖర్చులు మరింత పెరగకుండా ఉండేందుకే వినియోగంపై కఠినమైన పరిమితులు విధించాల్సి వస్తోందని ఆయన వివరించారు.మరోవైపు, ఏఐ కోసం టెక్ కంపెనీలు చేస్తున్న అప్పులు విపరీతంగా పెరుగుతున్నాయని ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. ఆల్ఫాబెట్, అమెజాన్, యాపిల్, మెటా, మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా వంటి దిగ్గజ సంస్థల మొత్తం అప్పు 2026 మధ్య నాటికి 578 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.54 లక్షల కోట్లు) చేరుకుందని తెలిపింది. 2025లో ఈ అప్పు 399 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది ఏఐ టెక్నాలజీ అభివృద్ధి, నిర్వహణ ఎంత ఖర్చుతో కూడుకున్నదో స్పష్టం చేస్తోంది.

ఇండియా కూటమి ర్యాలీ వల్ల రూ. 11 వేల కోట్ల నష్టం..

ఎవరు చెల్లిస్తారన్న వ్యాపార సంఘాలు

ఇండియా కూటమి ర్యాలీతో ఢిల్లీ వ్యాపారులకు భారీ నష్టం

రామ్‌లీలా మైదానం చుట్టూ దుకాణాలు మూతపడటంతో దెబ్బతిన్న వ్యాపారం

దుకాణాలను బీజేపీనే బలవంతంగా మూయించిందని రాహుల్ గాంధీ ఆరోపణ

రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిన్న 'ఇండియా' కూటమి నిర్వహించిన ర్యాలీ కారణంగా తమకు రూ.11,000 కోట్ల మేర భారీ వ్యాపార నష్టం వాటిల్లిందని ఢిల్లీ వ్యాపార సంఘాలు ఆరోపించాయి. పండుగల సీజన్‌లో ఈ ర్యాలీ నిర్వహించడం వల్ల వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నదని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసింది.సీటీఐ ఛైర్మన్ బ్రిజేష్ గోయల్ మాట్లాడుతూ... నిన్న జరిగిన ర్యాలీ వల్ల ఢిల్లీకి ప్రత్యక్షంగా రూ.11,000 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. ఇందులో రిటైల్, హోల్‌సేల్ వ్యాపారం ద్వారా రూ.8,800 కోట్లు, రవాణా, లాజిస్టిక్స్ రంగంలో రూ.1,500 కోట్లు, హాస్పిటాలిటీ, పర్యాటక రంగంలో రూ.500 కోట్ల నష్టం జరిగిందని వివరించారు. రామ్‌లీలా మైదానానికి 5 కిలోమీటర్ల పరిధిలోని చాందినీ చౌక్, కన్నాట్ ప్లేస్, కరోల్ బాగ్, సదర్ బజార్ వంటి ప్రధాన మార్కెట్లలోని సుమారు 2.5 లక్షల దుకాణాలు పూర్తిగా మూతపడ్డాయని సీటీఐ పేర్కొంది. దీనివల్ల దాదాపు 20 లక్షల మంది రోజువారీ కార్మికులు, వీధి వ్యాపారులు ఉపాధి కోల్పోయారని, వారికి రూ.200 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపింది.మరోవైపు, ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. బీజేపీ ప్రభుత్వమే బలవంతంగా దుకాణాలను మూయించిందని ఆయన ఆరోపించారు. ర్యాలీకి వచ్చిన వారు స్థానిక వ్యాపారులకు మద్దతుగా షాపింగ్ చేయాలని తాము కోరామని, కానీ బీజేపీ ప్రభుత్వం అన్ని దుకాణాలను మూయించేసిందని ఒక వీడియోలో విమర్శించారు.

ఢిల్లీలో గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతి

ఇంటర్నెట్ డెస్క్:

దీపావళి నేపథ్యంలో న్యూఢిల్లీలో పర్యావరణ హిత గ్రీన్ క్రాకర్స్‌ను కాల్చేందుకు సుప్రీంకోర్టు తాజాగా అనుమతించింది. నవంబర్ 7, నవంబర్ 8 తేదీల్లో గ్రీన్ క్రాకర్స్‌కు అనుమతిస్తూ జస్టిస్ ఎంఎం సుంద్రేశ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఆ రెండు రోజుల్లో ఉదయం 6 – 7 గంటల మధ్య, మళ్లీ రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య మాత్రమే ఈ టపాసులను కాల్చేందుకు అనుమతిస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది.ఈ అంశంపై గతవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. పూర్తిస్థాయి నిషేధం విధించేందుకు నిరాకరించింది. నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని కూడా సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. పదే పదే మార్గదర్శకాలు జారీ చేసినంత మాత్రాన ప్రయోజనం ఉండదని, హాస్యాస్పందంగా మారుతుందని పేర్కొంది. 'ప్రజల సెంటీమెంట్స్‌ను అర్థం చేసుకున్నాము. పూర్తిస్థాయి నిషేధం విధించలేము. కానీ ఆ స్థాయి కఠిన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి సృష్టించవద్దు' అని కేంద్రం తరఫున వాదనలు వినిపించిన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీకి కోర్టు స్పష్టం చేసింది.టపాసుల నియంత్రణ కోసం ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఈ సందర్భంగా కోర్టు అభిప్రాయపడింది. టపాసుల విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రముఖ క్రీడాకారులు, సెలబ్రిటీల సాయం తీసుకోవాలని కూడా సూచించింది. టపాసుల వల్ల పర్యావరణానికి కలిగే నష్టం, తలెత్తే అనారోగ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొంది.

వేడెక్కిన రాజకీయం.. విజయసాయిరెడ్డి, కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం

విజయవాడ ,

విజయవాడ మేయర్ సీటు కేరాఫ్‌గా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, టీడీపీ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య మాటల యుద్ధం సాగింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగడం వెనుక టీడీపీ కుట్ర ఉందని విజయసాయిరెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలపై టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే o2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారాం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. విజయసాయి రెడ్డి కావాలనే టీడీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీంతో విజయవాడ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనుసన్నల్లోనే ఏబీవీ వెంకటేశ్వరరావు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నారని విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రాధాను జనసేన పార్టీలోకి పంపించి.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఏబీవీని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలపడం చంద్రబాబు మార్కు దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనమని విజయసాయి రెడ్డి అన్నారు. ఏబీవీకి వామపక్షాలు మద్దతు తెలుపుతుండటంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వైసీపీలు అన్ని ఒక్కటేనని, కలసి రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. 'జగన్ నెవర్ అగైన్' అని శపథం చేసిన ఏబీవీ ఉద్దేశపూర్వకంగానే రెడ్డి పారిశ్రామికవేత్తలను టార్గెట్ చేశారని, ఇటువంటి పాలిటిక్స్‌ని ప్రజలు హర్షించరని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.అయితే విజయసాయిరెడ్డి కామెంట్స్‌పై కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తమ ఉనికిని చాటుకునేందుకే o2గా ఉన్న సాయిరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏబీ వెంకటేశ్వరరావు ఒక రిటైర్డ్ అధికారి అని, ఆయన వ్యక్తిగత హోదాలో పోటీ చేస్తున్నారని కేశినేని చిన్ని అన్నారు. దీనికి టీడీపీకి ముడిపెట్టడం వైసీపీ కుట్ర అని పేర్కొన్నారు. విజయసాయిరెడ్డి ఇప్పుడు ఔఆం కూటమిలో చిచ్చు పెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. విజయసాయిరెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా... ఎంత బురద జల్లినా కూటమి ఐక్యతను దెబ్బతీయలేరని, వంగవీటి రాధాను అత్యధిక మెజారిటీతో మేయర్‌గా గెలిపించుకుని కూటమి పార్టీలు సత్తా చాటుతాయని కేశినేని చిన్ని సవాల్ విసిరారు. అదేవిధంగా అన్నిచోట్ల కూటమి విజయంతో విజయసాయిరెడ్డి లాంటి నోళ్లు మూయిస్తామని ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు.

ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీలో భారీ ర్యాలీ

సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

: డా. పెరుమాండ్ల రామకృష్ణ





న్యూఢిల్లీ, నవంబర్ 1, 2026:

ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఓటు బచావో -- దేశ్ బచావో" భారీ ర్యాలీలో వరంగల్ స్థానిక ఎమెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి గారు రేవూరి ప్రకాష్ రెడ్డి గారు కె ఆర్ నాగరాజు గారు గంద్ర సత్యనారాయణ రావు గారు మరియు డీసీసీ ఇనుగాల వెంకట్రామిరెడ్డి గార్లతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా. పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు, రాజ్యసభ సభ్యులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు, తెలంగాణ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు జాతీయ కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర నాయకులు, పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు అత్యంత విలువైనది. ఓటు హక్కును, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగే విధంగా పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి" అని అన్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని ఆయన పేర్కొన్నారు

ఢిల్లీలో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ మరియు ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమంగా నిలిచిందని డా. రామకృష్ణ తెలిపారు

ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం :డాక్టర్ పిడమర్తి రవి

సామాన్యుల ఓట్లు తొలగించే ఆ ప్రజాస్వామికంగా ఎన్నికలలో గెలవాలనే కుట్రతో లక్షలాది ఓట్లు తొలగించిన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పై న్యాయవిచరణ చేపట్టి వెంటనే ఆ పదవీల నుంచి తొలగించాలని ఈరోజు కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాంలీల మైదానంలో నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీకి మద్దతుగా ఢిల్లీలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారితో కలిసి రామ్ లీలా మైదానం బయలుదేరిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ వైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒక్కళగడ్డ చంద్రశేఖర్




ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూఓట్ల దొంగ సీఈసీ జ్ఞానేష్ కుమార్ పై న్యాయ విచారణ చేపట్టాలని, దేశంలోని ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, ఓట్ చోరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు గాలమెత్తి ప్రజాస్వామ్యవాదులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు దేశం ఎమర్జెన్సీని తలపిస్తుందని సామాన్య పౌరులకు రాజ్యాంగ బద్ధమైన భద్రత కరువైందని అన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రతి పౌరులు గమనిస్తున్నారని త్వరలో ఈ దేశాన్ని పాలించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఖమ్మం ఇన్చార్జి మినిస్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో చలో ఢిల్లీ విజయవంతం అయిందని అన్నారు

ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి: పిడమర్తి రవి

తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కులమైన మాదిగలకు న్యాయం చేయండి
తెలంగాణ ఉద్యమ తో పాటు వర్గీకరణ ఉద్యమం చేసిన నాకే అవకాశం ఇవ్వండి

త్వరలో నియమించే గవర్నర్ కోట ఎమ్మెల్సీ స్థానాన్ని మాదిగ కోటాలో నాకు అవకాశం ఇవ్వాలని టిపిసిసి అధ్యక్షులు శాసన మండల సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పిడమర్తి రవి . రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నాకు అవకాశం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమంతో పాటు వర్గీకరణ ఉద్యమం చేసిన నాకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభించలేదని గవర్నర్ కోట ఎమ్మెల్సీ స్థానాలలో నాకు శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పించి మాదిగలను చట్టసభలకు పంపే విధంగా చూడాలని మహేష్ కుమార్ గౌడ్ గారిని ఢిల్లీలో కలిసి పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వర్గీకరణ సమస్య పరిష్కారమైన సందర్భంగా మాదిగల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా కానీ మాదిగలకు రాష్ట్ర ప్రభుత్వంలో సంచిత స్థానం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడు కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్ మరియు ఇతర మాదిగ నాయకులు పాల్గొన్నారు





ప్రజల కోసం పరితపించే మనసు.. ప్రజా సంక్షేమం కోసం నిరంతర పోరాటం.. ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న నాయకత్వం.. మంత్రివర్యులు

శ్రీ వాకిటి శ్రీహరి గారికి
జన్మదిన శుభాకాంక్షలు



ప్రజల సంక్షేమమే లక్ష్యంగా.. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతున్న గౌరవ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఇట్లు
మీ మట్టిపల్లి శ్రీను
13వ వార్డు మెంబర్ నార్కట్‌పల్లి

పేదల సొంతింటి కలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న భరోసా

సొంతిల్లు కేవలం ఒక కట్టడం కాదు అది ప్రతి నిరుపేద కుటుంబం యొక్క ఆత్మగౌరవ ప్రతీక తొమ్మిదేళ్లుగా ఎదురుచూసిన కళ్లలో ఆనందబాష్పాలు ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు

కూలిపోయే గుడిసె నుండి కూరిమి నిండిన పక్కా గృహంలోకి నిరుపేదల భవిష్యత్తుకు ప్రజా ప్రభుత్వం వేస్తున్న బలమైన పునాది




రెక్కాడితే గాని డొక్కాడని బతుకులకు ఇప్పుడు సొంత ఇంటి నీడ దొరికింది ఇందిరమ్మ ఇళ్లతో తీరిన దేవరకద్ర పేదల దశాబ్దాల కల

ప్రతి పేదవాడి సొంతింటి కల నిజమైనప్పుడే నిజమైన ప్రజాస్వామ్యానికి సార్థకత ఆ దిశగానే ప్రజా ప్రభుత్వ అడుగులు


దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

టీమ్ జీఎంఆర్
దేవరకద్ర కాంగ్రెస్

బాలన్న అడుగులో అడుగై నడుస్తూ...



ఆయన ప్రతి విజయానికి వెన్నుదన్నుగా నిలుస్తూ...కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ...
ఆయన ఆశయాలకు అండగా, విజయ ప్రస్థానంలో భాగస్వామిగా నిలుస్తూ...
బాలన్న విజయాల వెనుక మీ సహకారం,మీ ప్రోత్సాహం ఎప్పటికీ చిరస్మరణీయం అమ్మ!
జ్యోతమ్మ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!





సింగరేణి కార్మికులకు దీపావళి కానుక..

రూ.419 కోట్ల బోనస్ ప్రకటించిన ప్రజా ప్రభుత్వం!
1. అర్హులైన సింగరేణి కార్మికులకు గరిష్ఠంగా రూ.1,10,250 బోనస్.
2. మొత్తం రూ.419 కోట్ల బోనస్ పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం.
సుమారు 38 వేల మంది కార్మికులకు లబ్ధి.
నవంబర్ 5న కార్మికుల బ్యాంకు ఖాతాల్లో బోనస్ జమ.
దసరా లాభాల వాటా, దీపావళి బోనస్‌తో కార్మికులకు అదనపు ఆర్థిక భరోసా.
మీ
గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు

RNI.No. TELTEL/2010/32434
ఆవేదన నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

‘సర్’ లోపాలపై సుప్రీం అసహనం

ఎట్టకేలకు కోట్లాదిమంది ఓటర్లు, లక్షలాదిమంది యువత, ప్రతిపక్షపార్టీలు గత ఏడాదికిపైగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లోని అవకతవకలపై చేస్తున్న న్యాయపోరాటం సుప్రీం కోర్టు పరిగణనలోకి రావడం చెప్పుకోదగిన అంశం. ఈ ప్రక్రియ అన్యాయమైనది, చట్టవిరుద్ధమైనది, రాజ్యాంగ విరుద్ధమైనది, ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమైనదని ఓటర్లు, యువత, ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. సుప్రీం కోర్టు ఇదే విధంగా ముందుగానే స్పందించి ఉంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతున్న వారికి ఎదురైన ఎన్నో ఇబ్బందులు, అనవసరమైన బాధలు తప్పి ఉండేవి. అంతేకాకుండా ఈ కాలంలో జరిగిన ఎన్నికలు ప్రజల నిజమైన అభిప్రాయాన్ని, వారు తమ పాలకులుగా ఎవరిని ఎన్నుకోవాలనుకుంటున్నారో వారి నిర్ణయాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించి ఉండేవి. ఢిల్లీలో చేపట్టిన ‘సర్’ ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎన్నికల సంఘాన్ని కొన్ని కీలక ప్రశ్నలు అడిగింది. ఇప్పటికే ఓటరుగా నమోదైన వ్యక్తి ఏ కారణం చేతనో ఎన్యుమరేషన్ ఫారాన్ని తిరిగి ఎన్నికల సంఘానికి సమర్పించకపోతే అతని ఓటు హక్కును శాశ్వతంగా రద్దు చేస్తారా? ఓటరు జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని కోరడం తప్పు కాదా? ఎవరైనా ఓటరు తన నివాసం చిరునామా మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యూమరేషన్ ఫారాలను సమయానికి సమర్పించలేదని ఓటర్ల జాబితానుంచి



తొలగించబడిన వ్యక్తులు, ఆ తర్వాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు కల్పించకూడదు? అని అభ్యంతరాలు లేవదీసింది. కోర్టుసమాచారం పొందండి ూశ్రీంశీ =ఱఽ – కరవుపై ముందస్తు మేలుకొలుపు అలాగే చట్టం నిర్దేశించిన పరిధిని మించి ఫారం6 లో మార్పులు చేయడానికి ఎన్నికల సంఘానికి ఏ అధికారం ఉందని నిలదీసింది. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, ఢిల్లీ లోని మొత్తం 1.45 కోట్ల మంది ఓటర్లలో సుమారు 47లక్షల మంది పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించబడ్డాయి. ఈ 47లక్షల మంది ఓటర్లను తిరిగి సంప్రదించేందుకు, వారి వివరాలను నిర్ధారించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) విధానంలో లోపం ఏమిటంటే ఓటర్ల నమోదు బాధ్యతను ప్రభుత్వం నుంచి ఓటర్ల బాధ్యతగా మార్చడం. ఒక వ్యక్తి కేవలం నివాసం మాత్రమే మార్చుకున్నా ఓటర్ల జాబితానుంచి అతని పేరును తొలగించేస్తున్నారు. లాయర్‌నుకలవండి ూశ్రీంశీ =ఱఽ – బ్యాంకు ఖాతాల్లో సొమ్ము భద్రమేనా? ూఽజవతీఅంవఎవఅ మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తాపత్రిక తెలుగు న్యూస్ బ్రేకింగ్ న్యూస్ బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించిన పేర్లలో 55% మంది ‘చిరునామా మార్చుకున్నారు’, లేదా ‘అందుబాటులో లేరు’ అనే కారణాలతో తొలగించబడ్డారు. ఈ పరిస్థితి సర్ మూడో దశలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 72 శాతానికి పెరిగింది. ఇవే కారణాలతో కర్ణాటకలో సుమారు 84లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారు. అయితే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దశలో కొత్త ఓటర్లతో కలిపి నికరంగా కేవలం 8.2లక్షల మందిని మాత్రమే జాబితాలో తిరిగి చేర్చారు. నివాసం మార్చుకున్న ఓటర్లను కొత్త ఓటర్లుగా మళ్లీ దరఖాస్తు చేసుకోమని కోరడం వల్ల ఎన్నికల సంఘం చారిత్రాత్మక లక్ష్యమైన ఓటు హక్కును విస్తరించే విధానం దెబ్బతింటుంది. 2002 03లో ఓటర్ల జాబితా సవరణ సమయంలో ఓటర్లు నివాసం మార్చుకుంటే ఆ కొత్త నివాసానికి అధికారులు వెళ్లి అక్కడే ఓటర్లుగా నమోదు చేసేవారు. ఎన్నికలసమాచారం చూడండి ూశ్రీంశీ =ఱఽ – ప్రజాగళమే ప్రజాస్వామ్యానికి బలం అదే సమయంలో వారి పాత ఓటరు నమోదు వివరాలను ముఖ్య ఎన్నికల అధికారి సమన్వయం చేసి సరిచూసేవారు. గతంలో ప్రభుత్వం, ఎన్నికల అధికారులు ఓటర్లను గుర్తించి వారి పేర్లను జాబితాలో చేర్చే బాధ్యత తీసుకునేవారు. కానీ ఇప్పుడు సర్ విధానంలో ఓటర్లే తమ పేర్లను తిరిగి నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఓటర్ల అర్హతను వారి కుటుంబ సభ్యుల సంఖ్య లేదా ఓటరుకు, వారి తల్లిదండ్రులకు మధ్య ఉన్న వయస్సు వ్యత్యాసం ఆధారంగా నిర్ణయించాలని ఏ చట్టం లేదా నిబంధన చెప్పడం లేదు.కానీ ఎన్నికల సంఘం ఇలాంటి అంశాల ఆధారంగా కొన్ని అసంబద్ధమైన, కంప్యూటర్ అల్గారిథమ్‌ల ఆధారిత ‘తార్కిక వ్యత్యాసాల తనిఖీలను’ చేపట్టింది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి తనిఖీల కారణంగా 22లక్షల మంది ఓటు హక్కును కోల్పోవడం అత్యంత బాధాకరం. వీరంతా తమకు న్యాయం చేయాలని కోరుతూ కోర్టు ట్రిబ్యునళ్లను ఆశ్రయించారు.అలాగే ఢిల్లీలో ముస్లింలను ఇతరులతో పోలిస్తే ఎక్కువ సంఖ్యలో అనుమానాస్పద ఓటర్లుగా గుర్తించారు. ఎన్నికలసమాచారం చూడండి ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ‘తార్కిక వ్యత్యాసాల తనిఖీలకు చట్టబద్ధమైన ఆధారం ఉందా లేదా అనే విషయాన్ని కోర్టు తేల్చాలి. కోర్టు కేవలం ఓటరు నమోదు గడువును పొడిగించడం, ప్రాంతాల వారీ ముద్రించిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించడం వంటి తాత్కాలిక పరిపాలనా పరిష్కారాలను మాత్రమే సూచించకూడదు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. లక్షలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారని ఆరోపణలు ఎదురవుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఓటు హక్కును కాపాడాలని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ఇంత తీవ్రమైన దెబ్బకొట్టిన ఎన్నికల సంఘాన్ని, ఆ సంఘాన్ని నిర్వహిస్తున్న బాధ్యులైన అధికారులను జవాబుదారీగా నిలబెట్టాలన్న అభిప్రాయం ఓటర్లలో కనిపిస్తోంది. అలాగే ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేసి, మొదటి నుంచి మళ్లీ ఈ ప్రక్రియను ప్రారంభించాలన్న వాదన వినిపిస్తోంది.

అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

చైనా జిడిపి పెరగొచ్చు

ప్రపంచ బ్యాంక్ అంచనా

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది.ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే



మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


50 శాతం సుంకాలు చాలా భారమే

నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

న్యూఢిల్లీ :

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ”రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి.” అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన ‘ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ’ రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఆవేదన నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

ఇంటర్నెట్:

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ.1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

20 కోట్ల ఓట్లు తొలగించేందుకు కుట్ర

పేదలు దళితులు ఆదివాసీలు, మహిళలపై కక్ష పెంచుకున్న ప్రధానమంత్రి మోదీని గద్దె దించేవరకు విశ్రమించం

కాంగ్రెస్ శ్రేణులను ఢిల్లీకి రాకుండా అడ్డుకోలేకపోయారు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

తెలంగాణ నుంచి వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



ఢిల్లీ: కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించి రెండు సార్లు అధికారంలోకి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, 2024 ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లు రద్దు చేయాలని, దళితులు, గిరిజనులు, మహిళల ఓట్ల తొలగించాలని భావించారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు దాటితే రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటు హక్కును తొలగిస్తారని ప్రజలు ఆ సంఖ్యను ఇవ్వకపోవడంతో పేదలు, దళితులు, గిరిజనులు, మహిళలపై కక్ష పెంచుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఓటు హక్కు తొలగింపునకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఓటు బచావో... దేశ్ బచావో పేరుతో ఢిల్లీ రాంలీలా మైదాన్‌లో ఆదివారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభకు ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసం నుంచి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. రాష్ట్రం నుంచి వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో కరచలనానికి పోటీ పడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశంలోని ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించారని, కానీ ఆ ఓటు హక్కును తొలగించేందుకు సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను అడ్డుపెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికే 13.50 కోట్ల ఓట్లు తొలగించారని, 20 కోట్ల ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మొత్తం ఓట్లలో 15 నుంచి 20 శాతం ఓట్లు తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.ప్రయోగాత్మకంగా ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ ఇప్పటికే బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిందని, ఢిల్లీలోనూ మరోసారి అలానే అధికారంలోకి రావాలని కుట్ర పన్నుతున్నారని సీఎం అన్నారు. ఈ కుట్రను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాంలీలా మైదాన్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని రాహుల్ గాంధీ నిర్ణయించారని తెలిపారు. సభకు తెలంగాణ నుంచి 15 వేల మంది వచ్చేలా పీసీసీ ఆధ్వర్యంలో రైళ్లు ఏర్పాటు చేస్తే, ఆఖరి నిమిషం వరకు నమ్మించి చివర్లో రైళ్లు రద్దు చేసి కార్యకర్తలు రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైళ్లు ఇవ్వకపోయినా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా ఢిల్లీ వచ్చారని, నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్ కార్యకర్తల సంకల్పాన్నిఅడ్డుకోలేకపోయారని అన్నారు. తెలంగాణ బలం ముందు, తెలంగాణ గళం ముందు మోదీ, అమిత్ షా, జ్ఞానేష్ కుమార్ తలవంచక తప్పలేదని సీఎం అన్నారునాడు రావణుడిని ఓడించేందుకు రాముడికి వానర సేన తోడ్పడినట్లు, నేడు నరేంద్ర మోదీని ఓడించేందుకు కాంగ్రెస్ వానర సైన్యం పోరాడుతుందని, ఇందులో విజయం సాధించే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాంలీలా మైదానంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకునే దీక్షతో నరేంద్ర మోదీ గద్దె కూలక తప్పదని, వాళ్లు గుజరాత్ వెళ్లక తప్పదని హెచ్చరించారు. రాంలీలా మైదాన్ లో ఇండియా కూటమి నేతలు ఇచ్చే సందేశాన్ని ప్రతి గ్రామానికి, ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సీఎం సూచించారు తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, అఖిలేష్ యాదవ్, మమతా బెనర్జీ, తేజస్వీ యాదవ్, మెహబూబా ముఫ్తీ, సంజయ్ రౌత్ లతో కలిసి ఓపెన్ టాప్ జీపులో రాంలీలా మైదాన్‌కు తరలివెళ్లారు. ర్యాలీలోనూ అంతకుముందు తెలంగాణ భవన్‌లోనూ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రితో సెల్ఫీలు దిగేందుకు, కరచాలనం చేసేందుకు పోటీపడ్డారు.

రామ్‌లీలా మైదాన్ ఓటు చోరీ బహిరంగ సభ విజయవంతం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఈరోజు నవంబర్ 1న ఢిల్లీ రామ్‌లీలా మైదాన్ లో జరిగిన చారిత్రాత్మక బహిరంగ సభను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు శుభాకాంక్షలు
పాల్గొన్న ప్రతి నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి భారతీయ పౌరునికి
మీరు చూపిన ఐక్యత, ప్రజాస్వామ్యంపై మీకున్న నమ్మకం, రాజ్యాంగ పరిరక్షణ కోసం మీరు చేసిన త్యాగం వెలకట్టలేనిది
దేశం నలుమూలల నుండి కన్యాకుమా రి నుండి కాశ్మీర్ వరకు, బెంగాల్ నుండి గుజరాత్ వరకు వచ్చిన లక్షలాది మంది గొంతు ఒకటే
ప్రతి ఓటు విలువైనది ప్రతి ఓటు లెక్కించాలి
రాజ్యాంగాన్ని కాపాడుదాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం
ఈ సభ కేవలం ఒక సభ కాదు – ఇది ప్రజల గొంతుక. ఇది భారత పౌరుల చైతన్యానికి నిదర్శనం
జయహింద్ జై భారత్ జై సంవిధాన్
మీ
ఓటు హక్కు పరిరక్షణ కోసం పోరాడే ఒక భారతీయ పౌరుడు కృతజ్ఞతలు
దీన్ని వాట్సాప్ స్టేటస్, ఫేస్‌బుక్ పోస్టర్, లేదా వాల్ పోస్టర్ టెక్స్ట్ గా వాడుకోవచ్చు.
జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్
దళిత రత్న దబ్బేట రమేష్ టిపిసిసి కార్యదర్శి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ఫోరం అధ్యక్షులు



దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న ఢిల్లీ రమేష్



న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఈరోజు నిర్వహించిన ఓట్ల చోరీ నినాదంతో జరిగిన భారీ బహిరంగ సభలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి అజారుద్దీన్, సంపత్ కుమార్, నాయకులతో కలిసి ఢిల్లీ రమేష్ పాల్గొన్నారు.





నకిరేకల్

42 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలందించి పదవీ విరమణ పొందిన శ్రీమతి ముస్కు కవిత శేఖర్ రెడ్డి గారి ఉద్యోగ విరమణ అభినందన సభను పి ఆర్ టు యు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా గాయిని ఉద్దీపన వైస్ చైర్మన్ శ్రీమతి వేముల పుష్పక్క గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయిని దంపతులను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. 42 సంవత్సరాల పాటు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయురాలిగా కవితా శేఖర్ రెడ్డి గారు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టు యు నాయకులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



హైదరాబాద్

హైదరాబాద్ పుప్పాలగూడ – మణికొండలోని శ్రీ ఇన్ఫినిటీ కన్వెన్షన్ లో జరిగిన ప్రముఖ వైద్యులు డా. బి. రమేష్ కుమార్ గారు మరియు డా. పి. మాలతి గార్ల ఉద్యోగ విరమణ వేడుక మరియు డా. బి. రమేష్ కుమార్ గారి జన్మదిన వేడుకకు ప్రజా గాయని ఉద్దీపన వైస్ చైర్మన్ శ్రీమతి వేముల పుష్పక్క గారు హాజరయ్యారు.

్యగ విరమణ పొందిన వైద్య దంపతులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్య రంగంలో వారు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వైద్యులు, అభిమానులు పాల్గొన్నారు









ఢిల్లీ

ఢిల్లీ రామ్ లీలా మైదానంలో ఈ రోజు జరుగుతున్న ఓటు చోరి గడ్డి చ్చడ్ భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు.
ఈ సభకు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం నకిరేకల్ బృందంతో కలిసి హాజరయ్యారు
దేశంలో ఓటు దొంగతనాన్ని నిరసిస్తూ, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఏఐసీసీ పిలుపు మేరకు జరుగుతున్న ఈ సభకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం
విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు.



హైదరాబాద్

హైదరాబాద్ హస్తినాపురంలో జరిగిన నకిరేకల్ వాస్తవ్యులు సంధినేని వెంకటేశ్వరరావు గారి కుమారుడి వివాహ నిశ్చితార్థ కార్యక్రమానికి ప్రజా గాయని ఉద్దీపన వైస్ చైర్మన్ శ్రీమతి వేముల పుష్పక్క గారు హాజరై కాబోయే నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.





ఢిల్లీ ధర్నా కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు కైలాష్ నేత తో పాల్గొన్న నాగార్జున సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గొడవర్తి రాజా ప్రసాద్ గారు తదితరులు పాల్గొన్నారు



హైదరాబాదు సహారా ఫంక్షన్ హాల్ చిప్పలపల్లి యాదగిరి గారికి కూతురు 21 డే సందర్భంగా కూతురిని ఆశీర్వదించడం జరిగింది . ఆశీర్వదించిన వారిలో మోత్కూర్ మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్. దీతీం.పార్టీ సీనియర్ నాయకులు. కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. ఎల్బీనగర్ దీతీం. పార్టీ సీనియర్ నాయకులు జెక్కిడి రఘువీరా రెడ్డి గారు ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు ఉండ్రాతి రవి. గుణగంటి మల్లేష్ తదితరులు

కావలి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సినీ నిర్మాత చిన్న శ్రీశైలం యాదవ్ మరియు బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్





శ్రీమతి శ్రీ కావలి పద్మ కృష్ణ యాదవుల కుమార్తె భవానిని శ్రీమతి శ్రీ నామ లక్ష్మి అనంతం ల కుమారుడు సాయి చరణ్ కి ఇచ్చి హైదరాబాద్ చేవెళ్ల రోడ్ రంగారెడ్డి జిల్లా మల్కాపూర్ బస్ స్టాప్ ఎదురుగా పద్మావతి కన్వెన్షన్ లో ఘనంగా వివాహ మహోత్సవం జరిపించారు. ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తన తమ్ముడి కుమార్తె వివాహం ఘనంగా జరిగిందని అలాగే దంపతులు ఇరువురు చాలా చక్కగా ఉన్నారని వారి వివాహ బంధం కలకాలం సాగాలని వాళ్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో నిత్య సంతోషాలతో ఒకరికొకరు కష్టాల్లో నష్టాల్లో సుఖాల్లో తోడుండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు



రాజ్యాంగాన్ని కాపాడుతూ గౌరవించే విధంగా ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, ప్రజల హక్కులను కాలరాస్తున్నటువంటి జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వైఖరికి నిరసనగా ఈరోజు ఢిల్లీలోని రాశీలీలా మైదానంలో జరుగుతున్న సభ గ్రౌండ్ కు ఉదయాన్నే హాజరైన టీపీసీసీ ఏస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్-ఛైర్మెన్లు డాక్టర్. మడికొండ శ్రీను, అర్షం అశోక్, బొజ్జం సాయి కుమార్, వెలకంటి అరుణ్ తదితరులు.



తెలంగాణ మట్టి పరిమళాన్ని పంచిన ఘనత తె.ర.సం కు దక్కింది.. రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ





తెలంగాణ మట్టి పరిమళాన్ని, తెలంగాణ భాష ఔన్నత్యాన్ని, ప్రజల ఆకాంక్షల ఆవేదనను, సాహిత్య సౌరభంగా పంచిన ఘనత తెలంగాణ రచయితల సంఘం తె.ర.సం కు దక్కిందని, ఇది కేవలం సాహిత్య సృజనకు పరిమితమైన సంస్థ మాత్రమే కాదని, సమాజంలోని మార్పులను గమనిస్తూ, సామాజిక చైతన్యాన్ని సాహిత్యం ద్వారా వ్యక్తీకరించే విశాలమైన సాహిత్య వేదిక అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఖఔజీ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు. ఆదివారం నాడు రవీంద్ర భారతిలో జరిగిన తెలంగాణ రచయితల సంఘం పన్నెండేండ్ల సభకు ఆయన అథితిగా హాజరై ప్రసంగించారు. సామాజిక స్పృహ అంటే కేవలం సమస్యలను గుర్తించడం కాదని, వాటి మూలాలను అర్థం చేసుకోవడం, మానవీయ కోణంలో విశ్లేషించడం, సమానత్వం వైపు సమాజాన్ని ఆలోచింపజేయడం వంటి బాధ్యతలు నిర్వర్తించడమని విరాహత్ అలీ స్పష్టం చేసారు. సామాజిక స్పృహతో, ప్రజల జీవితాల పట్ల స్పందించే సాహిత్య దృక్పథంతో నిరంతర కృషిని కొనసాగిస్తున్న తెలంగాణ రచయితల సంఘం పన్నెండేండ్ల ప్రస్థానం కేవలం కాలప్రయాణం కాదని, సామాజిక బాధ్యతతో సాగిన అక్షర ప్రస్థానమని ఆయన కొనియాడారు. ప్రపంచీకరణ, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక మాధ్యమాల ప్రభావంతో సాహిత్య స్వరూపం మారుతున్న నేటి రోజుల్లో సాహిత్యానికి ఉండాల్సిన మానవీయ విలువలు, సామాజిక స్పృహ మాత్రం మారకుండా ఉండేందుకు కవులు, రచయితలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని విరాహత్ అలీ కోరారు. తె.ర.సం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వర శంకరం అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీనియర్ సంపాదకులు కె. శ్రీనివాస్ కీలకోపన్యాసం చేయగా, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నందిని సిధారెడ్డి, ప్రముఖ కవి,గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, కవి, రచయిత, సీనియర్ పాత్రికేయుడు బైస దేవదాస్ లు అథితులుగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కవులు, రచయితలు ఈ సభలో పాల్గొన్నారు

పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా

-సంపన్న కాలనీలో పేదలకు నివసించే హక్కు లేదా!
-నివసించే హక్కును హరిస్తున్న ప్రభుత్వం! -పేదల భూముల కబ్జాకు ప్రయత్నిస్తున్న అధికార పార్టీ నాయకులు!
-పేదల గుడిసెల జోలికొస్తే ఊరుకోం!
-వైయస్సార్ నగర్ గుడిసవాసులకు అండగా ఉంటాం!
-వెంటనే గుడి సవాసులకు పట్టాలు ఇవ్వాలి!
-ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్, సామాజిక వేత్త కేదల ప్రసాద్, జనసేన నేత పద్మజాదేవి!

01/11/2026: కాజీపేట

పేదల గుడిసెలు కూల్చివేయడమే ఇందిరమ్మ రాజ్యమా? సంపన్న కాలనీలో పేదవర్గాలకు నివసించే హక్కు లేదా అని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేదల ప్రసాద్ పటేల్, జనసేన పార్టీ పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ పద్మజాదేవి ప్రశ్నించారు. ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాజీపేటలోని వైయస్సార్ నగర్ గుడిసెలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాజీపేట వైఎస్సార్ నగర్ లో సర్వే నంబర్ 70,71,72,73 లలో సుమారు 150 పేద కుటుంబాలు గత మూడు దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వీరికి ఇంటి నెంబర్లతో పాటు ఆధార్, ఓటర్, రేషన్ కార్డులలు కూడా ఉన్నాయని, అయినప్పటికీ కొంతమంది అధికార పార్టీ నాయకులు ఈ భూములపై కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్ నగర్ కు చెందిన పేదలకు రాజ్యాంగం కల్పించిన నివసించే హక్కును ప్రభుత్వం హరిస్తుందని విమర్శించారు. అనేక ఏళ్లుగా నివసిస్తున్న 150 కుటుంబాలను తొలగించకుండా ఇదే స్థలంలో వీరికి పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి ఈ భూముల కబ్జాకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.





పేదలకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శనిగరపు లక్ష్మి,నీరటి పావని, జానపట్ల మంజుల, జానపట్ల శిరీష,ఎండి అష్టల్ , ఎండి నికత్, ఎండి నజీమా, సంబారి రుక్మమ్మ, గుండ్రాతి భాగ్యలక్ష్మి, ఎండి రఫీయా, రాపర్తి ధనలక్ష్మి, చిలగాని ధనలక్ష్మి , ఓర్సు శంకరమ్మ, పూల లావణ్య, నీరటి పుష్ప, రాజగోపాల రేణుక, శనిగరపు సతీష్, ఓర్సు కొమురయ్య,నీరటి ఏలియా, ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ గడ్డపై తెలంగాణ యువజన కాంగ్రెస్ సమరభేరి

రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారి నాయకత్వంలో భారీ సంఖ్యలో ఢిల్లీకి తరలివెళ్లిన



తెలంగాణ యువజన కాంగ్రెస్ శ్రేణులు. ఓటు చోరీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటంలో భాగంగా నేడు నిర్వహించిన భారీ ర్యాలీలో యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు.





ఈ రోజు ఢిల్లీ లో జరిగే రాహుల్ గాంధీ గారు తలపెట్టిన ఓటు బచావో దేశ్ బచావో ఆందోళన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు అలాగే వనపర్తి గౌరవ డీసీసీ అధ్యక్షులు మరియు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారి మరియు వనపర్తి ప్రియతమ ఎం ఎల్ ఏ గౌరవ మేఘు రెడ్డి అన్న గారితో కలిసి పాల్గొన్న వనపర్తి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజ్ కుమార్ మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు.

ఇట్లు
రాజ్ కుమార్
చైర్మన్
ఎస్సీ డిపార్ట్మెంట్ వనపర్తి జిల్లా



సకల ఆత్మల పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

మెత్రాసన బిషప్ కరణం ధమన్ కుమార్





నల్లగొండ, నవంబర్ 2(అన్వేషనేత్రం ప్రతినిధి):

సకల ఆత్మల పండుగను పురస్కరించుకొని నల్లగొండ కతోలిక విచారణ కుటుంబాల ఆధ్వర్యంలో దివ్య పూజాబలి వేడుకలు భక్తిశద్ధలతో నిర్వహించారు. మరణించిన కుటుంబ సభ్యుల ఆత్మలకు శాంతి చేకూరాలని, భగవంతుని సన్నిధిలో నిత్య విశ్రాంతి లభించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ మెత్రాసన బిషప్ కరణం ధమన్ కుమార్, విచారణ గురువు గంగారపు బాలస్వామి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దివ్య పూజాబలులు సమర్పించారు. కార్యక్రమంలో ఫాదర్లు బాలరాజు, జయరాజు, జీవన్ ప్రకాష్, రాయప్ప, కిరణ్, ఆంటోని, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కతోలిక విశ్వాసులు హాజరై మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్థించారు.

ఢిల్లీలో రాహుల్ గాంధీ నియంతృత్వంలో జరిగిన ఓటు బచావో దేశ్ బచావో కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి కార్యదర్శి చేవెళ్ల బాలయ్య బాబు





రాహుల్ గాంధీ నియతృత్వంలో జరిగిన ఓటు బచావో దేశ్ బచావో కార్యక్రమంలో పాల్గొని జుఎవీ లు వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు అంటూ నినాదాలు చేసిన డిసిసి కార్యదర్శి చేవెళ్ల బాలయ్య బాబు ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాల నుంచి సుమారు పది లక్షల మంది పైగా హాజరయ్యారు ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ా x= ని పూర్తిగా నిలిపివేయాలని జుఎవీ మిషన్లను రద్దుచేసి వాటి స్థానంలో బ్యాలెట్ పేపర్ పై అన్ని రకాల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు



డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్టును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి.. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డిమాండ్

అన్వేషనేత్రం హైదరాబాద్,నవంబర్ 2 :

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. డిపి డిపి యాక్ట్ ను రద్దు చేయాలన్న డిమాండ్ తో జాతీయ స్థాయిలో అన్ని క్లబ్లను యూనియన్లతో కలిపి భారీ స్థాయిలో ఉద్యమం రూపొందించాలని ప్రెస్ క్లబ్ నిర్ణయించింది.సోమాజిగూడ లో సోమవారం నాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్. విజయకుమార్ రెడ్డి అధ్యక్షతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ప్రత్యేకంగా సమావేశమైంది. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ. రాజేష్ ,అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్. ఉమాదేవి, మర్యాద రమాదేవి, శంకర్ శిగ, వనం నాగరాజు, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, రచన ముడుంబై, అశోక్ దయ్యాల, ముత్యాల సత్తిబాబు, అమిత్ బట్టు పాల్గొన్నారు. జర్నలిస్టుల హక్కులను హరించే విషపూరిత చట్టాల ను విరమించుకునేంతవరకు ప్రెస్ క్లబ్ పోరాటం చేయాలని నిర్ణయించింది.
డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ వల్ల పరిశోధనాత్మక జర్నలిజం పై ఈ చట్టం గొడ్డలి పెట్టు కానుందని , సమాజానికి మంచి వార్తలు రాకుండా ఈ చట్టం అడ్డుపడుతుందని ప్రెస్ క్లబ్అభిప్రాయపడింది. జర్నలిస్టుల సమస్యలను నిర్ణీత కాల పరిమితిలో పరిష్కరించాలని, సోమాజిగూడ లోని స్థలాన్ని ప్రెస్ క్లబ్ కు లీజు ఇవ్వాలని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ పాలకమండలి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ప్రెస్ క్లబ్ లీజు స్థలం కేటాయింపు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు, వయోవృద్ధ జర్నలిస్టులకు పింఛన్లు మంజూరు చేయాలని, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేసింది.ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూడా ప్రెస్ క్లబ్ కు స్థలం లీజు విషయంలో సానుకూలంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కార్యవర్గం కోరింది.రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఇందుకోసం ఒక కార్యచరణను రూపొందిస్తున్నట్టు ప్రెస్ క్లబ్ ప్రకటించింది.



తెలంగాణ అభివృద్ధికి ఐఆర్‌సీ సదస్సు వేదిక కావాలి

రహదారులు, ఆస్పత్రుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

అధికారులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశం





నల్లగొండ /హైదరాబాద్,నవంబర్ 2 (అన్వేషనేత్రం ప్రతినిధి):రాష్ట్రంలో చేపడుతున్న రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు, కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రహదారుల నిర్మాణాలు, హైబ్రిడ్ యాన్యుటీ విధానంలోని రహదారుల పనుల పురోగతి, టిమ్స్ ఆస్పత్రులు, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి, నిమ్స్ విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాలపై సమీక్షించారు. ఆల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేసి ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.
ఈ నెల 19 నుంచి 22 వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో జరగనున్న 85వ భారత రహదారుల కాంగ్రెస్ సదస్సు ఏర్పాట్లపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న ఈ ప్రతిష్ఠాత్మక సదస్సును తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, మౌలిక వసతులు, పెట్టుబడుల అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పే వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు. సదస్సులో ప్రత్యేక తెలంగాణ ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడంతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. డిసెంబరులో నిర్వహించనున్న 'పెట్టుబడుల తెలంగాణ' ప్రపంచ సదస్సుకు ముందస్తు సన్నాహక వేదికగా ఐఆర్‌సీ సదస్సును వినియోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు.
85వ భారత రహదారుల కాంగ్రెస్ సదస్సు వేదికగా రాష్ట్ర రహదారి నెట్‌వర్క్, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కీలక ప్రకటనలు వెలువడనున్న నేపథ్యంలో, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదస్సును విజయవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ఊతమివ్వాలని పేర్కొన్నారు.





న్యూ ఢిల్లీ,

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మాట్లాడుతున్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి మాణిక్యం. జై కాంగ్రెస్, జై రాహుల్ గాంధీ గారు, జై ఉత్తమన్న గారు, జై టైగర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్న గారు, జై పటేల్ రమేష్ అన్న గారు, జై గుడిపాటి నర్సన్న గారు, జై పోతు భాస్కర్ అన్న గారు, జై కాంగ్రెస్, జై కాంగ్రెస్ సేవాదల్.



ఈరోజు తొర్రూరు పట్టణంలోని బి.ఆర్ కన్వెన్షన్ హాల్ లో రామిని శ్రీనివాస్ గారి మనుమడు చిరంజీవి వర్ధన్ జన్మదిన వేడుకల్లో పాల్గొని చిరంజీవి నీ ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పెదగాని సోమన్న గారు, తొర్రూర్ మాజీ సర్పంచ్ చాపల బాపు రెడ్డి గారు మరియు చాపల సాగర్ రెడ్డి గారు తదితరులు చిరంజీవిని ఆశీర్వదించడం జరిగింది

పట్టభద్రులారా.. మీ ఓటు హక్కును వినియోగించుకోండి..

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పట్టభద్రుడి ఓటు కీలకం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు, పట్టభద్రులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజ్ఞప్తి..


నవంబర్ 6లోగా పట్టభద్రుల ఓటరు నమోదును పూర్తి చేసుకోండి..

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి గడువు అని పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి కోరారు
పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకే పరిమితం కాదని, విద్యావంతుల అభిప్రాయాలకు, యువత భవిష్యత్తుకు, నిరుద్యోగుల ఆశలకు, సమాజ అభివృద్ధికి ప్రతిబింబమని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉందని, అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకుని, ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని .విద్యావంతులైన పట్టభద్రులు చైతన్యవంతమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. విద్య, ఉపాధి, యువతకు అవకాశాలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చే ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు చురుకుగా పాల్గొనాలని సూచించారు.
పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధితో పాటు విద్యావంతులు, నిరుద్యోగ యువత ఆకాంక్షలకు ప్రాధాన్యత కల్పించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును బాధ్యతగా భావించి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.
మీ ఓటు మీ హక్కు మాత్రమే కాదు.. మీ భవిష్యత్తును నిర్ణయించే శక్తి కూడా. ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలి" అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయపాత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట





ఐపీఎల్‌లో ట్రెండింగ్‌లో నోట్ సంబరాలు

మొన్న రఘు శర్మ, నిన్న ఉర్విల్ పటేల్. ఈ ఐపీఎల్?లో నోట్ సంబరాలు చేసుకొని ట్రెండింగ్?లో నిలిచిన క్రికెటర్లు వీళ్లు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ మహారాజ్ సింగ్ కూడా అదే ట్రెండ్ ఫాలో అవుతూ మైదానంలో అలాంటి సెలబ్రేషన్సే చేసుకొని వైరల్? అయ్యాడు. అయితే ఐపీఎల్?లో ఇలా చిటీ రాసుకొచ్చి కెమెరాకు చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకోవడంపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డెల్ స్టెయిన్ స్పందించాడు. ఐపీఎల్?లో ఈ రకమైన సెలబ్రేషన్స్?కు కాలం చెల్లిందని అభిప్రాయపడ్డాడు.తాజాగా ఎకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ యువ ఆటగాడు ఆకాశ్ మహారాజ్ సింగ్ అదరగొట్టాడు. మూడు వికెట్లు తీసి చెన్నై టాపార్డర్?ను కుప్పకూల్చాడు. అతడు వరుసగా గైక్వాడ్, శాంసన్, ఉర్విల్ పటేల్?ను పెవిలియన్?కు చేర్చాడు.





కోహ్లీ, ధోనీ సరసన సునీల్ నరైన్..

ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరపున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు.2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి. అంతటితో ఆగకుండా, మిగిలిన జట్ల గెలుపోటములు, నెట్ రన్ రేట్ వంటి ఎన్నో లెక్కలు కోల్‌కతాకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. మిగతా జట్లు మెరుగైన ఫామ్, రన్ రేట్‌తో దూసుకుపోతుండటంతో, ఈ సీజన్‌లో కోల్‌కతా ప్లేఆఫ్స్‌కు చేరడం దాదాపు అసాధ్యమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

RNI.No. TELTEL/2010/32434
అక్షయపాత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA





విడాకులు వచ్చే వరకు నటించను

తనపై ట్రోల్స్ రావడంపై కన్నీటి పర్యంత అయిన జయం రవి

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన మీడియా ముందు మాట్లాడుతూ...తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు. ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బందిపెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు అంటూ ఎమోషన్ అయ్యారు. నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది. నా కెరీర్‌లో 95 శాతం చిత్రాలు హిట్. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశా. అలాంటి నాపై ఎన్ని నిందలు వేస్తున్నారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని నేను లక్షలు పెట్టివాళ్లను చదివించాను. వాళ్లపై నాకున్న ప్రేమ గురించి ఎవరికీ ఏమీ తెలియదు. నాకు ప్రేమలేదని రాసేస్తున్నారు. అవి ఎంత బాధిస్తోయో మీకేం తెలుసు అని బాధపడ్డారు. కేవలం ట్రోలింగ్ కారణంగానే తన స్నేహితురాలు కెనీషాను కోల్పోయానని అన్నారు. ఆమె ఎన్నో వేధింపులు ఎదుర్కొందన్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు అన్నీ తొలగిపోయిన తర్వాత కచ్చితంగా నటిస్తానని రవిమోహన్ చెప్పారు.

క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా

ట్రోల్స్ భరించలేక..చెన్నై వదిలి వెళుతున్నా

గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్దాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434